కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
గురువారం 06 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ధాన్యం బోనస్, రైతు భరోసా, రుణమాఫీ డబ్బు చెల్లించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు




3

# ప్రణాళికతో చదివి విజయం సాధించాలి



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఆరోగ్యంపై విద్యార్థులు శ్రద్ధ పెట్టి బయటి ఫుడ్ తీసుకోవడం మానివేయాలి
- జీవితంలో సులభంగా ఏది రాదు... వచ్చినా మన దగ్గర ఉండదు




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జీవితంలో విద్యార్థులు ప్రణాళికతో చదివి నిర్దేశించుకున్న లక్ష్యం సాధించడంలో విజయ వంతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక ఎన్.ఎస్.పి. క్యాంప్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో వేగంగా నడిపితే ప్రమాదాలు జరుగుతున్నాయనే భయం చాలా మంచిదని, భయం అనేది సర్వ సాధారణ మని, ప్రతి మనిషికి భయం ఉంటుందని, సమయంతో

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు
- మాదిగల దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్‌లను అమలు జరపాలి

3



## ప్రత్యేక మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి

- రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి
- మార్క్‌ఫెడ్, నా ఫెడ్ ద్వారా మిర్చిని కొనుగోలు చేయాలి
- కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టం చేయాలి
- సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

4



## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

4



## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు సూచనల మేరకు 25 డివిజన్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వంత్ రెడ్డికి బిసి కులగనన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు గాను పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా బీసీ సంఘ నాయకులు బండారు శ్రీనివాస్,దాసరి పూర్ణ ,అని శెట్టి గిరి, సంపటం నరసింహారావు మాట్లాడుతూ భారతదేశంలోని మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగనన చేపట్టి ఆ బిల్లుని అసెంబ్లీలో ఆమోదింపజేసి బీసీల రాజ్యాధికార ఆకాంక్షను నెరవేర్చుటకు నడుంబిగించినటువంటి రేవంత్ రెడ్డి గారికి బీసీ సంఘాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని చెప్పారు . అదేవిధంగా జిల్లా ఎస్సీ సంఘం నాయకులు మార్కంపూడి నాగభూషణం మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని చెప్పారు .ఈ కార్యక్రమంలో కందికొండ శ్రీనివాస్, ఏరువా కృష్ణమూర్తి ,గార్ల వెంకన్న, బొడ్డు మధు, పంది నరేష్, మైనార్టీ నాయకులు కాజా, కంబాల అచ్యుత, కే పద్మావతి, కే సంధ్య, సైదాబీ , లతీఫ్ బి ,మంగమ్మ ,రమ్య, ఉమా, నాగమణి తదితరులు పాల్గొన్నారు

## మట్టూరి సీతారత్నమ్మకు బీఆర్ఎస్ నేతల నివాళులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కల్లూరు మండలం లింగాల గ్రామంకు చెందిన మట్టూరి సీతారత్నమ్మ ఫిబ్రవరి 1వ తారీఖున వారి భర్త మట్టూరి భద్రయ్య మరణించగా మనస్తాపంచెంది, ఈరోజు సీతారత్నమ్మ హఠాన్మరణం చెందింది, వారి పార్థివదేహానికి నివాళులర్పించి, సీతారత్నమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. ఈ కార్యక్రమంలో ముత్యాల వెంకటప్పారావు, తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదివి విజయం సాధించాలి

(మొదటిపేజీ తరువాయి..)

భయాన్ని ఎలా మేనేజ్ చేయాలో నేర్చుకోవాలని అన్నారు. అలాగే పరీక్షల గురించి భయం తగ్గాలంటే ముందు నుంచే ప్రణాళికతో చదవాలని అన్నారు. మనకు జీవితంలో ఏది సులభం కాదని, శ్రమ లేకుండా వస్తే మనకు విలువ ఉండదని అన్నారు. నిర్దేశిత లక్ష్యం మేరకు క్రమ పద్ధతిలో కష్టపడాలనీ, ఈ రోజు పని రేపటికి వాయిదా వేయవద్దని, పనులు వాయిదా అలవాటు పడితే లక్ష్యాలను చేరుకోలేమని, జీవితంలో సరైన సమయంలో లక్ష్యం దిశగా పని చేయకపోతే గొప్ప భవిష్యత్తు కోల్పోతామని అన్నారు. రాబోయే నెల రోజుల పాటు జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలని, బయట జంక్ ఫుడ్, చిప్స్ తిన వద్దని, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని అన్నారు. మనం ఎంత పరీక్షకు సిద్ధమైన ఆరోగ్యంగా లేకుంటే ఆశించిన ఫలితాలు సాధించలేమని ఆరోగ్యాన్ని చూసుకోవడం కూడా కీలకమని కలెక్టర్ తెలిపారు. మన లక్ష్యాలను ఎలా సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని, లేని



వాటి గురించి ఆలోచిస్తూ కూర్చుంటే వైఫల్యాలే వస్తాయని, మన వైఫల్యాలకు ఇతరులను ఎప్పుడూ దూషించవద్దని, ఎక్కడ పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని, పరీక్షలలో మనం ఎలా రాస్తామనే అంశం మాత్రమే మనపై ఆధారపడి ఉంటుందని, మన పనిని మనం జాగ్రత్తగా, సరిగ్గా చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు తమపై నమ్మకం పెట్టుకోవాలని, ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధం కావాలని, మన స్నేహితులు ఏ సబ్జెక్టులో వీక్ గా ఉన్నారో అందులో వారికి అవసరమైన శిక్షణ అందించాలని, మనతో పాటు మన స్నేహితులు కూడా బాగా పరీక్షలు రాసేలా వారిని సన్నద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులు నమ్మకంతో పరీక్షలు రాయాలని, జీవితంలో మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎన్ని ఆటంకాలు వచ్చిన సాధించాలని, గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు మోటివేషన్ స్పీకర్ నాగేశ్వర్ రావు పిల్లలకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతిని జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి కూర్చొని ఆసక్తిగా విన్నారు. విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు జీవితాంతం గుర్తుండేలా మంచి బహుమతిని అందించాలని, జీవితం అందమైనదని, ప్రణాళికా ప్రకారం ముందుకు వెళ్లి భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని, కోపం, సోమరితనం వీడి ఎప్పటి పనులు అప్పుడు చేసే విధంగా అలవాటు చేసుకోవాలని, సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని, నెల రోజులపాటు పూర్తిగా ముట్టుకోవద్దని, మనం చేయగలమనే కాన్ఫిడెన్స్ ను పెంచుకోవాలని, మనం అనుకుంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐ.బి.ఎం.తో యస్.బి.ఐ.టి. అవగాహనా ఒప్పందం

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఎప్పటికప్పుడు నైపుణ్యాలకు పదును పెట్టడం ద్వారా తమ కెరియర్లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సి. ఎస్.ఆర్ బాక్స్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఐ.బి.ఎం. తో యస్.బి.ఐ.టి. కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం కళాశాలలో జరిగిన సదస్సులో సంస్థ ప్రతినిధితో అవగాహనా ఒప్పందం తో పాటు విద్యార్థులకు ఓరియంటేషన్ అందించారు. గత 9 సంవత్సరాలుగా జరుగుతున్న సంస్థ కార్యక్రమాలను తెలపడంతో పాటు విద్యార్థులకు సంస్థ అందించే శిక్షణా విధానాన్ని వివరించారు. ట్రైనింగ్స్, ఇంటర్న్షిప్స్, జాబ్ రెడీనెస్ మరియు జాబ్ అసిస్టెన్స్ అందించటంలో సుమారు దశాబ్దం అనుభవం ఉన్న సి.యస్.ఆర్. బాక్స్ ఫౌండేషన్తో అవగాహన వల్ల తమ విద్యార్థులకు కావలసిన నైపుణ్యాలను





ఉచితంగా అందించగలమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా వ్యాపించి ఉన్న సి.యస్.ఆర్. బాక్స్ ఫౌండేషన్ ఖమ్మంలో తమ కళాశాలకు అవకాశం అందించటం తమపై మరింత బాధ్యతను పెంచిందని వారు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని నైపుణ్యాభివృద్ధి చెందాలని వారు ఆశించారు. ఐ.బి.యం వారు సి.యస్. ఆర్. బాక్స్ ఫౌండేషన్ ద్వారా జరిగిన ఒప్పందం రానున్న మూడు సంవత్సరాలు విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని, ఈ ప్లాట్ఫార్మ్ ద్వారా సుమారు 80 వేల కోర్సులను విద్యార్థులు ఉచితంగా అభ్యసించవచ్చని, ఆధునిక సాంకేతిక రంగాలలో విద్యార్థులకు ఐ.బి.ఎం. కంపెనీ ప్రతినిధుల సహకారంతో ఇంటర్న్షిప్స్ అవకాశాలు లభిస్తాయని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇచ్చిన సహకారానికి కళాశాల యాజమాన్యం ఐ.బి.యం.తో పాటు సి.యస్.ఆర్. బాక్స్ ఫౌండేషన్కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.యస్.ఆర్. బాక్స్ ఫౌండేషన్ సీనియర్ ఎంగేజ్ మెంట్ అసోసియేట్ రాజగోపాల్ నాయుడుతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డాఎం యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు డాఎం కె. అమిత్ బింధాజ్, డా? కె. స్ఫూర్తి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవులపల్లి శివరామయ్య శర్మకు నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నేతలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నందు నమస్తే తెలంగాణ రిపోర్టర్ రమణ తండ్రిగారైన దేవులపల్లి శివరామయ్య శర్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి ఫోటోకు పూలు వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరితూ నివాళులు అర్పించి, రమణ కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలం స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# మహిళలు అర్థికంగా ఎదగాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నైపుణ్యతతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. బుధవారం నగరంలోని టేకులపల్లిలోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలు కలెక్టర్ కు పూలమొక్కలు అందించి ఘనంగా స్వాగతించారు. మహిళా ప్రాంగణం అధికారిణి వేల్పుల విజేతతో కలిసి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగి కావాల్సిన మౌళిక సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, డైనింగ్ హాల్ లను




పరిశీలించారు. మహిళలకు స్వయం ఉపాధి సహకారానికి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బంది పనితీరుకు కితాబు ఇచ్చారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్‌లో వృత్తి శిక్షణ పొందుతున్న మహిళలు, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ నిచ్చి వారికి స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో జిల్లా మహిళా ప్రాంగణంలో ట్రైనింగ్ ఇస్తున్నామని అన్నారు. నేటి సమాజంలో పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రతీ మహిళకు శిక్షణ అందించి జీవనోపాధి పొందే విధంగా మహిళా ప్రాంగణం ద్వారా పూర్తి భరోసా లభిస్తుందని తెలిపారు. ఆడపిల్లలు అర్థికంగా గొప్ప స్థాయికి ఎదగడం కోసం కేవలం ఉపాధి కల్పనలోనే కాకుండా వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి కూడా శిక్షణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కేవలం శిక్షణ వరకే పరిమితం కాకుండా శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి కూడా కల్పిస్తున్నామని చెప్పారు. శిక్షణ తర్వాత సబ్సిడీ రుణాలు కూడా ఇప్పించేందుకు మహిణా ప్రాంగణం సహకరిస్తుం దని అన్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యు. / ఏ.ఎన్.ఎం కోర్సుల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండవ ర్యాం కులు సాధించిన మహిళా ప్రాంగణం నర్సింగ్ విద్యార్థులను కలెక్టర్ అభినందించి, మెమెంటో లను బహుకరించారు. విద్యార్థినులకు స్టడీ, ఉపాధి అవకాశాల మెటిరియన్‌ను అందించారు. వరుసగా రెండోసారి కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకులను మహిళా ప్రాంగణం కైవసం చేసుకున్నందేకు కృషి చేసిన మహిళా ప్రాంగణం అధికారిని వేల్పుల విజేత ను శాలువాతో కలెక్టర్ సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థినులు, శిక్షణ పొందుతున్న మహిళాలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం సిబ్బంది సరస్వతి, స్పందన, హిమ బిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, పల్లవి, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు
- మాదిగల దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్‌లను అమలు జరపాలి




ఖమ్మం, కెరటం న్యూస్

మూడు దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో సమన్యాయం, సామాజిక న్యాయం ఉందని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, అనగారిన వర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలోని 59 ఉపకులాలకు దామాషా ప్రకారం సమన్యాయం, సామాజిక న్యాయంకోసం జరుగుతున్న పోరాటానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమన్నారు. ఏక్ సభ కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్, సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్కా సహకారంతో ఎస్సీ వర్గీకరణను చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని, జైలు పాలయ్యారని అయినప్పటికీ ఉద్యమాన్ని ముందుకు నడిపి వర్గీకరణ విజయాన్ని ముద్దాడిన మాన్యశ్రీ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్నకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాన న్నారు. ఎస్సీ వర్గీకరణ లో మాదిగ, మాదిగ ఉపకులాలకు 9శాతం కాదు దామాషా ప్రకారం 11శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు వేల్పుల నరసింహారావు, నాయకులు ఎర్రగుట్ట రమేష్, లంకా వెంకటేశ్వర్లు, ఊదగాని రంజిత్, గుండ్ల రత్నబాబు, కనకం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాల తోవ 7వ వార్షికోత్సవం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

- 9న జెడ్పీ మీటింగ్ హాల్‌లో నిర్వహణ
- అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన కథల, కవితల పుస్తకం అవిష్కరణ
- ముగ్గురు కథా రచయితలకు అక్షరాల తోవ పురస్కారం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఈ నెల 9న ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్ లో ఉదయం 10 గంటలకు జరుగనున్న సుప్రసిద్ధ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఏడో వార్షికోత్సవం వాల్‌పోస్టర్‌ను ఖమ్మంలోని న్యూఇరా



స్కూల్ ప్రాంగణంలో ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ఐ.వి రమణారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్షరాల తోవ సాహిత్య సంస్థ చేస్తున్న సేవ ఎనలేనిదన్నారు. వర్ధమాన, ఔత్సాహిక కవులను ప్రోత్సహించడం, బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేలా పాఠశాలల్లో సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. 7వ వార్షికోత్సవం సభ విజయవంతం కావాలని అభిలాషించారు. అనంతరం అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ మాట్లాడుతూ 9న జరిగే వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల, కవితల పోటీల్లో గెలుపొందిన వారి కథలు, కవితలతో రూపొందించిన పుస్తకాన్ని అవిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా అందజేసే అక్షరాల తోవ పురస్కారాన్ని కథల పోటీల్లో విజేతలుగా నిలిచిన ముగ్గురికి అందజేయనున్నట్లు తెలిపారు. సాహితీ ప్రియులు, పోషకులు, కవులు, రచయితలు, కళాకారులు పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ధాన్యం బోనస్, రైతు భరోసా, రుణమాఫీ డబ్బు చెల్లించాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ధాన్యం బోనస్, రుణమాఫీ, రైతు భరోసా డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాలకు వెంటనే జమ చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతు రుణమాఫీ 60%, ధాన్యం బోనస్ 70%, రైతు భరోసా 96% పెండింగ్లో ఉందని అన్నారు . రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్




అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అందించే రైతు బంధు పేరు మార్చి భరోసా చేసిన మూడు వ్యవసాయ సీజన్లో రైతులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంటే ఒక సీజన్లో మాత్రమే రైతు భరోసా విడుదల చేసింది అన్నారు, రెండు సీజన్ ల పెండింగ్ ఉంటే పెంచిన మొత్తం తో వేయాల్సి ఉండగా కేవలం సగం మాత్రమే మండలం లో అతి చిన్న రెవెన్యూ గ్రామం లో రైతులకు భరోసా విడుదల చేసి మిగితా గ్రామాలను పెండింగ్లో ఉంచారు అన్నారు. డిసెంబర్ 10 నుంచి ధాన్యం విక్రయం చేసిన రైతులకు బోనస్ అందలేదు, జిల్లా లో 60 శాతం రైతులు కు రుణమాఫీ పూర్తి కాలేదని అన్నారు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి మాట నమ్మి రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న రైతులు బ్యాంకు లకు అప్పు చెల్లించి రుణమాఫీ కాక, కొత్త అప్పు రాక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు అని అన్నారు రుణమాఫీ, ధాన్యం బోనస్, రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు, ఖమ్మం జిల్లా 9 గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు కాక ఇబ్బందులు పడుతున్నారు అని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని మంత్రులు హామీ ఇచ్చారు, మరో వారం రోజులు పాటు ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు మిర్చి రైతులు సమస్యలు పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలి అని కోరారు, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతులకు, పేదలకు, కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని కేంద్ర బడ్జెట్ కి సవరణలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 10 హైదరాబాద్ లో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు, తాతా భాస్కరరావు,బండి రమేష్, వాసిరెడ్డి ప్రసాద్,ఎస్ కె మీరా, దుగ్గి కృష్ణ సహాయ కార్యదర్శులు గోడవర్తి నాగేశ్వరరావు బిక్కసాని గంగాధర్, సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి,మల్లేల సన్మధరావు, బాణాల శ్రీనివాసరావు, బింగ్గి రమేష్,కుసుపూడి మధు ,కోల్లేటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై భగ్గుమన్న మాలమహానాడు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఎస్సీ వర్గీకరణ పై జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం అసంబద్ధంగా అన్యాయంగా ఎస్సీలను వర్గీకరిస్తూ అసెంబ్లీలో తీర్మానించడం పట్ల మాల మహానాడు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం అంబేద్కర్ సెంటర్లోని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీలను విభజిస్తూ దళితులను విభజించి పాలించే కుట్రలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనన శాస్త్రీయంగా లేదని ఆర్టికల్ 21 ప్రకారం కులగనన కేంద్రమే చేయాల్సి ఉందని రాష్ట్రాలకు అధికారం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన అంతా తప్పుల తడికేనని మాలలకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని గుంతేటి హెచ్చరించారు రాష్ట్ర కో కన్వీనర్ పల్లా రాజశేఖర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు సూచనలు కూడా పరిగణలోకి తీసుకోకుండా తప్పుడు కులగననతో ఏకపక్షంగా ఎస్సీలను వర్గీకరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ వర్గీకరణను తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ పెరిగిన షెడ్యూల్డ్ కులాల జనాభా ఆధారంగా ఎస్సీల రిజర్వేషన్లు 20 శాతానికి పెంచకుండా ప్రస్తుతం ఉన్న 15% ని అసంబద్ధంగా అజ్ఞానంతో విభజించారని మాలలను అణచివేసే కుట్ర జరుగుతు ందని మండిపడ్డారు రాజ్యాంగం ప్రకారం అందరికీ సామాజిక న్యాయం అందాలని దేశంలో వివిధ కులాల్లో పేదరికం పెరగడానికి విద్య ఉద్యోగాలు పొందక పోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని ఇప్పటికైనా దళితులలో పేద వర్గాల అభివృద్ధికి శాస్త్రీయ విధానాన్ని ప్రకటించాలని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను లింగాల డిమాండ్ చేశారు భవిష్యత్తులో దళిత ఐక్య ఉద్యమాలు నిర్వహించి పాలకుల కుట్రలు చేదిస్తామని రవికుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నేతలు కొట్టె సుధాకర్ దాసరి శ్రీనివాస్ తొగరు భాస్కర్ చింతమల్ల గురుమూర్తి రెంటాల ప్రసాద్ జమ్మి వీరబాబు పేరం మల్లయ్య తలారి రాధాకృష్ణ కరాటే వేణు గొట్ట ముక్కుల శ్రీనివాస్ మేనయ్య రమేష్ చింతల వెంకటేశ్వర్లు ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి

- రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి
- మార్క్ ఫెడ్, నా ఫెడ్ ద్వారా మిర్చిని కొనుగోలు చేయాలి
- కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టం చేయాలి
- సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా మిర్చి బోర్డును ఏర్పాటు మార్క్ఫెడ్ నాఫెడ్ మిర్చి పంటను కొనుగోలు చేయాలి.రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మద్దతు ధర చట్టం చేయాలి. రైతులకు పంటలకు పెట్టుబడి సాయం చేయాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో ఉన్న వ్యవసాయ మార్కెట్లో మిర్చి రైతులను మిర్చి పంటను మిర్చికి వస్తున్న ధరలను తెలుసుకోవటానికి మిర్చి మార్కెట్ యార్డుని సిపిఎం ప్రతినిధి బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి పంటను కొనటానికి ప్రత్యేకంగా మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి. మార్క్ఫెడ్ నా ఫెడ్ మిర్చి పంటను కొనుగోలు చేయాలి. రైతులకు గిట్టుబాటు ధరను కల్పించాలి . రైతులు అసలే నకిలీ విత్తనాల తోటి మోసపోతా ఉన్నారు. అంతేకాకుండా మిర్చి పంటకు ఎకరాకు లక్షల రూపాయలు పెట్టుబడి అవుతుంది మిర్చి ధర గత సంవత్సరం ఒక క్వింటాలుకు 25 వేల రూపాయలకు పలికిన ధర ఈ సంవత్సరం జెండా పాట 15 వేల రూపాయలు చేయడం 13వేల రూపాయలు రైతుల నుంచి కొనుగోలు చేయడం జరుగుతా ఉంది. 80% ఉంది మిర్చి రైతులు తమ మిర్చిని నాణ్యతగా చేస్తున్నారు కానీ జెండా ప్రకారం కొనుగోలు చేయడం లేదు అందరి రైతుల దగ్గర కూడా జెండా పాట ప్రకారం కొనుగోలు చేయాలి. అలా చేయని పక్షంలో రైతులు చాలా నష్టపోతా ఉన్నారు. పైన మార్కెట్లు మిర్చి పంట ఎక్కువ దిగుబడి పెరుగుతుండటం చూసి పైన ఖరీదార్లు రేట్లు తగ్గించి కొనడం ఆ విధంగా ఇక్కడ ఖరీదారులు కూడా రేట్లు తగ్గించి కోనడం జరుగుతుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం పత్తికి గాని మిర్చి కి గాని కనీసం మద్దతు ధర ప్రకటించకుండా మార్క్ఫెడ్ విధానాన్ని నా ఫేడు విధానాన్ని తీసుకురావాలని దాని ద్వారా మిర్చి ఖరీదును చేయాలని ఆ విధంగా రైతుకి కనీస మద్దతు ధర ప్రకటించాలని. ఢిల్లీలో రైతులు ఒక సంవత్సర కాలం నుండి తమ హక్కుల కోసం మద్దతు ద్వారా కావాలని పోరాటాలు చేస్తా ఉంటే ఢిల్లీలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మోడీ ఏమి పట్టించుకోకుండా మౌనంగా ఉంటున్నాడు వెంటనే రైతుల సమస్యలు తెలుసుకొని రైతు నాయకులను చర్చలకు పిలిచి వాళ్ల సమస్యల పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. అలాంటప్పుడే రైతు క్షేమంగా ఉంటాడని లేనిపక్షంలో రైతులు చాలామంది పెట్టుబడి కూడా రాకుండా నష్టపోతారని కాబట్టి వెంటనే కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతు భరోసా గాని పెట్టుబడి సహాయం గాని రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయాలని మద్దతు ధర కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రైతులను కలుపుకొని ప్రజా ఆందోళనలో చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మార్కెట్ చైర్మన్ హనుమంతరావు గారిని మరియు మార్కెట్ కార్యదర్శిని కలిసి రైతుల సమస్యలను వివరించడం జరిగింది ప్రతిరోజు కూడా చైర్మన్ హనుమంతరావు గారు మరియు కార్యదర్శి గారు మార్కెట్లో పర్యవేక్షణ చేయాలని రైతుల నుండి ఖరీదార్లు సరైన ధరలను కొనుగోలు చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్,యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, షేక్ మీరా సాహెబ్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, షేక్ సైదులు, షేక్ హిమామ్,యర్రా రంజిత్, శీలం వీరబాబు, వ్యాపార వర్గాల నాయకులు పోతురాజు జార్జి, బండారు వీరబాబు, బజ్జూరి రమణారెడ్డి, పగడాల మోహన్రావు, ఈశ్వర్, మేడబోయిన లింగయ్య, రంగు హనుమంత చారి, షేక్ బాబు, మహిళా సంఘం త్రి టౌన్ అధ్యక్షురాలు బండారు సునీత, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల చారిత్రాత్మక విజయం

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు
- మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య



కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం అభినందనీయమని, ఇది చారిత్రాత్మక విజయమని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి నేతృత్వంలో బలహీన వర్గాలకు పూర్తి న్యాయం జరిగేలా చారి త్రాత్మకంగా కుల గణన చేపట్టడం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కుల గణనకు సంబంధించి తీసుకు న్న నిర్ణయం బీసీల భవిష్యత్తును మరింత బలపరిచే విధంగా ఉంద ని, ఈ ప్రక్రియ ద్వారా బీసీల జనాభా గణనీయంగా వెలుగులోకి వస్తుందని తెలిపారు. బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరిచేందుకు కుల గణన కీలక మైలు రాయిగా మారిందని అన్నారు. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కూడా మరో చారిత్రాత్మక ఘట్టమని "పెండ్ర అంజయ్య" అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయాన్ని సాధించేందుకు తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి బీసీ సామాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

భారతదేశ కార్మిక వర్గానికి అనుకూలంగా ఉన్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్పుచేసి, నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించడాన్ని నిరసిస్తూ,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఫిబ్రవరి 5 న దేశ వ్యాపిత నిరసన దినం పాటించాలని జాతీయ కార్మిక సంఘాలు,సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్-ఎస్ డబ్ల్యు ఎఫ్(సిఐటియు అనుబంధం),స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్-ఎస్ డబ్ల్యు యు(ఐఎన్ టియుసి అనుబంధ) సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం డిపోలో కార్మికులు నిరసన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. బుధవారం ఉదయం స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎస్ డబ్ల్యు యు రాష్ట్ర కార్యదర్శి బత్తినేని హనుమంతరావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 26 కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్ గా రూపొందించారని, భారతదేశ కార్మిక వర్గానికి నష్ట దాయకమైనటువంటి,కార్మికుల శ్రమశక్తిని



కారుచౌకగా పెట్టుబడు దారులకు దోచిపెట్టి కార్మికులను కట్టు బానిసలుగా నిలబెట్టేందుకు రూపొందించిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గద్దం లింగమూర్తి మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం వెంటనే 26 కార్మిక చట్టాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని,ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని,ఆర్టీసీలో వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు, బుగ్గవీటి లింగమూర్తి, కుక్కల కృష్ణయ్య, బొక్కా నాగిరెడ్డి, ఆర్.వీరబాబు, బండి పుల్లయ్య,రమా, జొన్నలగడ్డ జయశ్రీ,గౌస్ పాషా,లాల్ భీ,జ్యోతి, రేణుక, శోభారాణి, రమణకుమారి, షేక్ జానీ, విజయలక్ష్మి, రాధ, యమున, మీసాల రవి, రాంబాబు, రఘు, కిరణ్, స్వామి, మల్లికాంబ, శోభారాణి నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకి మొదటి అడుగుకి 10వ తరగతి మార్కులే ఆధారం

- భద్రాచలం ఐ టి డి ఏ పి ఓ రాహుల్
- రేగుబల్లి 1 బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన
- ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఐటీడీఏ పీవో
- పదవ తరగతి మెటీరియల్ రగులు పంపిణీ
- ప్రధానోపాధ్యాయులు వార్డెన్ సబ్జెక్టు ఉపాధ్యాయులు స్థానికంగా ఉండి విద్యార్థినిలను పర్యవేక్షించాలి







**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

గిరిజన విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో వేసే మొదటి అడుగు ప్రారంభం అయ్యేది పదవ తరగతిలో పొందిన మార్కుల తోటే ఆధారపడి ఉన్నందున ప్రత్యేక శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడే మీరు పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి 1 (లక్ష్మీ నగరం) గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి భోజనాలు చేసిన ఆయన ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాలు అందుతున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థినిలతో ప్రత్యేకంగా సమావేశమై పరీక్షలలో పాటించవలసిన మెలకువల గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వ్యవసాయం, కూలి పనులు చేసుకుంటూ మా పిల్లలు బాగా చదువుకొని వృద్ధిలోకి వస్తారని ఆశపడతారని వారి ఆశను నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రద్ధగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంతో పాటు మీ విద్యాభ్యాసాన్ని పై చదువులు చదవడానికి వెసులుబాటు కల్పించుకోవాలని పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ మార్కులు నీట్, ఎంసెట్ లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా మీరు అనుకున్నది చదవడానికి పదవ తరగతి మార్కులు తప్పనిసరిగా అవసరం పడతాయని అందుకు క్రమశిక్షణతో చదువుకొని 10/10 ర్యాంకు వచ్చేలా కంకణం కట్టుకోవాలని అన్నారు.

అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడానికి 40 రోజుల సమయం ఉన్నందున ఉదయం సాయంత్రం తప్పనిసరిగా స్టడీ అవర్స్ నిర్వహించాలని, వెనుకబడ్డ పిల్లలను టీచర్లు తప్పనిసరిగా బాధ్యత వహించాలని, పదవ తరగతి పరీక్షలు అంటే పిల్లలు భయపడకుండా వారికి అవగాహన కల్పించాలని, ప్రధానోపాధ్యాయులు వార్డెన్, సబ్జెక్ట్ టీచర్లు తప్పనిసరిగా స్థానికంగా ఉండి పిల్లల పర్యవేక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని, పిల్లలను ఎవరిని ఇంటికి పంపకూడదని, హెచ్ఎం మరియు సబ్జెక్ట్ టీచర్లు ఎవరు సెలవులు పెట్టకూడదని అన్నారు. విద్యార్థినిలు స్లిప్ టెస్టులు రాసిన అనంతరం మార్కుల జాబితాను చూసి మీరు రాసింది కరెక్టో కాదో సంబంధిత ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థినిలకు రగ్గులు పదవ తరగతి స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏ టి డి ఓ అశోక్ కుమార్, ఎస్ ఓ ఉదయభాస్కర్, తాసిల్దార్ అశోక్ కుమార్, హెచ్ఎం సావిత్రి, వార్డెన్ పార్వతి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే తప్పుడు తడకలు కాకి లెక్కలు

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

బిఆర్ఎస్ పార్టీ BC సెల్ మండల నాయకులులి కుమ్మరికుంట సూర్య రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు ఈ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే తప్పులతడకగా,కాకి లెక్కలతో అశాస్త్రీయంగా ఉందని బి ఆర్ ఎస్ బీసీ సెల్ దుమ్ముగూడెం మండల నాయకులు కుమ్మరి కుంట సూర్య ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదేళ్లలో తెలంగాణ జనాభా కేవలం 2లక్షలు మాత్రమే పెరిగిందని ఈ ద్వారా పేర్కొనడం విడ్డూరంగా ఉందని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2014లో జరిపించిన ఎస్ కె ఎస్ ప్రకారం బీసీలు (ముస్లింలలోని బీసీలు కాకుండా) 52% అని నిర్ధారణ కాగా, ఇప్పుడు 46%శాతమేనని ప్రభుత్వం వెల్లడించడం,6% తగ్గించి చూపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక, ఈ తప్పులతడక సర్వే నివేదికను మంత్రిమండలి ఆమోదించడం, చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడు సమాచారమిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం మే అని అన్నారు ప్రభుత్వంలో బిసిలను భాగస్వాములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీలో పూర్తిగా లోపించిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కొరకు.కామారెడ్డి లో జరిగిన సభలో డిక్లరేషన్ లో తెలంగాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వొస్తే బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని నమ్మ పలికి ఇప్పుడు అధికారంలోకి వోచినాక బి సి డిక్లరేషన్ అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా కనపడటం లేదని ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేటతెల్లమయ్యిందన్నారు. కులగణన సర్వేలో చోటుచేసుకున్న తప్పులను వెంటనే సరిదిద్దాలని,ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పించాలని,కేబినెట్ విస్తరణలో నలుగురు బీసీలకు స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పోరాట యోధుడు అమరజీవి కాసాని ఐలయ్య



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య నేటి యువతరానికి ఆదర్శప్రాయుడని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. ములకపాడు యలమంచి సీతారామయ్య భవనంలో ఐలయ్య సంతాపసభ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య కాసాని ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐలయ్య ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ఉద్యమ పోరాటాల్లో ముందుండి పనిచేసిన విప్లవ నాయకుడని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కోసం, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని రైతుల సమస్యలు పరిష్కారం కోసం ముందుండి పోరాటం చేసిన మహా యోధుడు ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోల్లి సత్యనారాయణ,మర్మం సమ్మక్క, మహమ్మద్ బేగ్, అపక రంగయ్య,కొడి వీరాస్వామయ్య, కల్లూరి శ్రీనివాస్, కారం వెంకటేశ్వర్లు, రమేష్, కల్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ బైలెల్లి నాది

- ధ్వజ స్తంభం గంట మోగడంతో ప్రథమ ఊరేగింపుకి కదిలిన గరగలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తజనం





**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

అమ్మవారి పై విశ్వాసానికి నమ్మకానికి ప్రతీకగా నిలిచే గరగల ఊరేగింపు సంబరంగా కోలాహలంగా జరిగింది. దుమ్ముగూడెం గ్రామంలో జరుగుతున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవంలో మూడోరోజు జాతరలో భాగంగా ప్రథమ ఊరేగింపుగా గరగలు ఇంటింటికి తిరిగే కార్యక్రమం. ఆలయంలో ఉన్న గరగలు ఊరేగింపుకు బయటకు వెళ్లాలంటే ముందుగా ఆలయ ధ్వజస్తంభానికి ఉన్న గంటలు వాటంతట అవే మోగాలి ఈ అపురూప అద్భుత దృశ్యాన్ని భక్తులు అత్యంత విశ్వాసంతో భక్తితో తిలకిస్తారు. బాగా ఆలయంలో ఉన్న 20 గరిగలను గ్రామానికి చెందిన పలువురు చీర జాకెట్ వేసుకుని అమ్మవారి వేషధారణలో అమ్మవారి గరికలు (నెత్తిన పెట్టుకొని తిరుగుతామని ముక్కు మొక్కుకున్నవారు ) తల మీదకు ఎత్తుకొని ధ్వజస్తంభం వద్దకు రాగా ఆలయ పూజారులు ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈ సందర్భంగా దూపా దీపాలతో హారతిస్తూ మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో సంబరాలు చేశారు. అనేకమంది భక్తులు పూనకాలతో ఊగిపోయారు. సుమారు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో భక్తులు ఎప్పుడా ఎప్పుడైనా ఎదురుచూస్తున్న అమ్మవారి నిదర్శనానికి ఆనవాలుగా నిలిచే అమ్మవారి గంట మోగడంతో భక్తులు ఒక్కసారిగా జై ముత్యాలమ్మ తల్లి మము చల్లంగా చూడమ్మా అంటూ నినాదాలు చేశారు. అనంతరం 20 గరిగెలతో ఊరేగింపుగా ఇంటింటికి వెళ్ళగా ప్రతి ఇంటి వద్ద గ్రామస్తులు భక్తులు కొబ్బరికాయ కొట్టి కానుకలు సమర్పించి మా కష్టాలన్నీ తొలగిపోవాలని మా కుటుంబ ఆరోగ్య ఐశ్వర్యాలతో సుఖశాంతులతో విరజిల్లాలని ఆశ్వీరా దించమ్మా అంటూ కుటుంబ సభ్యులు నేలపై పడుకోగా గరికలు వారిని దాటుకుంటూ ఆశీర్వదించుకుంటూ ముందుకు సాగాయి. మొదటి ఊరేగింపు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బాణాసంచాను పేల్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడో రోజు అమ్మవారి జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మోహన్ ఆర్కెస్ట్రా భీమవరం వారిచే సినీ మ్యూజికల్ నైట్ కార్యక్రమం నిర్వహించగా భక్తులు స్థానిక దుమ్ముగూడెం మండల అనేక గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దుమ్ముగూడెం సీఐ అశోక్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.